# నేడు జగిత్యాల, వేములవాడకు అధినేత కేసీఆర్

## ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్న ప్రగతి ప్రదాత

- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- జగిత్యాలలో ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు
- ఇప్పటి వరకు పదకొండు సభలు సక్సెస్
- ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేసిన గులాబీ బాస్
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్



జగిత్యాలలలో రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది

జగిత్యాల, నవంబర్ 25: ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు అన్ని విధాలా కలిసొచ్చిన పూర్వ కరీంనగర్ గడ్డ నుంచే ఈ సారి కూడా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2014, 2018 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ వేదికగానే ప్రారంభించి, విజయం అందుకొని అధికారం చేపట్టిన ఆయన, మరోసారి ఇక్కడి నుంచే రంగంలోకి దిగారు. గత నెల 15న హుస్నాబాద్ వేదికగా ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో పద మూడు నియోజకవర్గాలకు గాను పదకొండు సభలు పూర్తి చేశారు. గత నెల 15న హుస్నాబాద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్ల, 7న మంథని, పెద్దపల్లి, 17న ఒకే రోజు కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు. తిరిగి ఈ నెల 20న మానకొండూర్, 24న రామగుండం సభలకు హాజరై దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు అన్ని చోట్లా సభలు గ్రాండ్ సక్సెస్ కాగా, ఆదివారం జగిత్యాల, వేములవాడలో నిర్వహించే సభలకు హాజరుకాబోతున్నారు. ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేయనున్నారు.

### జగిత్యాలలో మాకునూరు సంజయ్ కుమార్‌కు మద్దతుగా

బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మాకునూరు సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో ప్రజా ఆశ్వీరాద సభకు నిర్వహిస్తున్నారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ నాయకులంతా సన్నాహాలు చేస్తున్నారు. శనివారం సభా ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్ పరిశీలించారు.

### 12 గంటలకు సభ.. ఏర్పాట్ల పరిశీలన

ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం కానున్నది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ ఖానాపూర్ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి కలెక్టరేట్ సమీపంలోనే ఉన్న గీతా విద్యాలయం మైదానానికి రోడ్డు మార్గం ద్వారా వస్తారు. కాగా, సభకు ఏర్పాట్లను రాజ్యసభ ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్‌కుమార్ శనివారం పరిశీలించారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీలు

### వేములవాడలో 'చల్మెడ'కు మద్దతుగా..

బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆదివారం వేములవాడ కోర్టు సమీపంలోని మైదానంలో ప్రజా ఆశ్వీరాద సభకు నిర్వహిస్తున్నారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ నాయకులంతా సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకులు లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్‌రెడ్డి, తీగల రవీందర్‌గౌడ్ అన్ని మండలాల కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.


### భారీ జన సమీకరణకు సన్నాహాలు

గులాబీ బాస్ ఆదివారం జగిత్యాల, వేములవాడ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల సభను జగిత్యాల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 48వార్డులు, జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల నుంచి జన సమీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్టీ గ్రామ స్థాయి నుంచి మొదలుకొని, పట్టణ స్థాయి, ముఖ్య కార్యకర్తలు, బూత్‌కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులంతా కలిసి కట్టుగా రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలిరావాలని పిలుపునిస్తున్నారు.

### మరో జగిత్యాల జైత్రయాత్రను తలపించాలి

- రాజ్యసభ ఎంపీ దీవకొండ దామోదర్‌రావు

సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ మరో జగిత్యాల జైత్రయాత్రను తలపించాలని రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌తో కలిసి శనివారం జగిత్యాల జిల్లాకేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రగతి ప్రదాతకు కృతజ్ఞత తెలుపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తులో చేయబోయే ప్రణాళికను సీఎం వివరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశంగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, శివకేసరి బాబు, బీఆర్‌ఎస్ నాయకులు ఒద్ది రాంమోహన్‌రావు, సమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.




నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

REAL ESTATE

★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316684

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# సుంకె రవిశంకర్‌ను గెలిపించండి

మల్యాల, నవంబర్ 25: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు చొప్పదండి ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### *తాటిపల్లిలో సుంకె సతీమణి ప్రచారం*

తాటిపల్లి గ్రామంలో శనివారం చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి, మరోసారి చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను కలిసి అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, స్థానిక నేతలు తదితరులున్నారు.

## మరోసారి కారు గుర్తుకే ఓటెయండి
## గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

### *ఇంటింటి ప్రచారంలో ఎంపీపీ*

కొడిమ్యాల, నవంబర్ 25: నాచుపల్లి గ్రామంలో శనివారం ఎంపీపీ మేన్నేని స్వర్ణలత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంబటి లత–తిరుమలేశ్, యూత్ నాయకులు గాజుల నరేశ్ తదితరులున్నారు.